# జనం గుండెల్లో నిలిచిన వైఎస్సార్


అద్దంకిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య


చీరాలలో గడియార స్తంభం సెంటర్‌లో వైఎస్సార్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తున్న వెంకటేష్


పర్చూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆమంచి

- ఘనంగా రైతు దినోత్సవం
- దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డికి నివాళులు
- నివాళులర్పించిన శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

**అద్దంకి/బల్లికురవ/జే.పంగులూరు/మేదరమెట్ల/అద్దంకి రూరల్:** జగనం గుండెల్లో నిలిచిన నేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. వైఎస్సార్ జయంతి, రైతు దినోత్సవం సందర్భంగా నియోజకవర్గస్థాయిలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. వైఎస్సార్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల రూపంలో ఆయన బతికి ఉన్నారన్నారు. అద్దంకి పట్టణంలోని బంగ్లా రోడ్‌లో నరసింహస్వామి దేవస్థాన ట్రస్ట్ బోర్డు చైర్మన్ నర్రావుల కొండలు, భవానీ సెంటర్‌లో పట్టణ నాయకుడు కాకాని రాధాకృష్ణమూర్తి, 20వ వార్డులోని ఎన్టీఆర్ కాలనీలో వైఎస్సార్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

☛ కొరిశపాడు మండలంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేదరమెట్ల పార్టీ కార్యాలయంలో సర్పంచ్ బొనిగల ఎలీశమ్మ ఆధ్వర్యంలో కేక్‌ను ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి కట్ చేశారు. సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పమిడిపాడులో సర్పంచ్ పాలపర్తి అంజలి ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బందికి దుస్తులు అందచేశారు.

☛ జే.పంగులూరు మండలంలో జెడ్పీటీసీ సభ్యురాలు రాయిణి ప్రమీళ, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయిని వెంకటసుబ్బారావు, మండల ఉపాధ్యక్షులు యర్రం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పంగులూరు బస్టాండ్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కల్లంవారిపాలెంలో మండల కన్వీనర్ స్వయంపు హనుమంతురావు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో సర్పంచ్ గుడిపూడి నాగేంద్ర రామారావు, ఎంపీటీసీ సభ్యుడు రాములు, అజిల్, నాగేశ్వరావు, గుడిపాటి ఐపరెడ్డి, శ్రీనివాసరెడ్డి, గుడిపాటి బద్రిరెడ్డి, బీ హనుమారెడ్డి, చిన్న వెంకటరెడ్డి, భాను తదితరులు పాల్గొన్నారు.

☛ జిల్లా రైతు అధ్యక్షుడు మండల కన్వీనర్ చింతల పేరయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి సందర్భంగా నక్కబొక్కలపాడు గ్రామ కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, కో ఆప్షన్ సభ్యుడు షేక్ శీను వలి, కే రాజుపాలెం సొసైటీ అధ్యక్షుడు ఒంగోలు సుబ్బారావు, సర్పంచ్ ధూళిపాళ్ల రామయ్య, స్థానిక నేతలు చింతల శ్రీనివాసరావు, టీ నరేశ్, బండి గంగాప్రసాద్, పావులూరి చందు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. వల్లాపల్లి, ఉప్పుమాగులూరు, కొప్పరపాలెం, కొమ్మినేనివారిపాలెం, కొప్పరపాడు, వెలమవారిపాలెం, కొత్తూరు, కూకట్లపల్లి, గ్రామాల్లో వైఎస్సార్ జయంతి ఘనంగా నిర్వహించారు.

### వైఎస్సార్ అంటేనే రైతు బాంధవుడు..

- నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి

**చినగంజాం/మార్టూరు/కారంచేడు/యద్దనపూడి:** ప్రజల హృదయాల్లో మరపురాని మహానేతగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిలిచిపోయారని పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను పర్చూరులో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమంచి కృష్ణమోహన్ స్థానిక పార్టీ కార్యాలయం నుంచి బొమ్మల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. బొమ్మల సెంటర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా వంగవీటి మోహనరంగా, బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు పంచి పెట్టారు. ఆయన ఆశయాలను సీఎం వైఎస్ జగన్ మోహనరెడ్డి నెరవేరుస్తున్నారని అన్నారు.

☛ ఇంకొల్లు గ్రామంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బండారు ప్రభాకరరావు, చిన్ని పూర్ణారావు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు.

☛ చినగంజాం రైల్వే స్టేషన్ సెంటర్‌లో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు టీ శ్రీనివాసరావు, అక్కల రామకృష్ణారెడ్డి, హేమంత్ రెడ్డి, కోట సుబ్బరామరెడ్డి, నాగయ్య, కిషోర్, నాగరాజు పాల్గొనగా స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కో ఆప్షన్ సభ్యులు మహ్మద్‌షా, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ పాదర్తి ప్రకాష్, సీనియర్ నాయకులు నూనె వెంకటేశ్వర్లు, మేడికొండ సునీల్ టీ కృష్ణ,బీ తిమోతి, టీ తిరుపతిరావు, ఎం సామ్యేలు, ఎం ఐజాక్, మేరుగ వెంకటేష్, రావూరి కృష్ణ, పీ బ్లెస్సీ, సీహెచ్ జాన్, మద్దిరాల పాలు, షేక్ సుభాని, పత్తిపాటి రామయ్య, మేడికొండ బాబురావు, ప్రసాద్, పాదర్తి దానియేలు, బాలు, దేవదానం, ఎం సుకుమార్, బడుగు చక్రవర్తి, రాజు, బొలిమెర మోషే, ఎం రాంబాబు, వలంటీర్‌లు, గృహసారథులు పాల్గొన్నారు.

☛ మార్టూరు మండల కార్యాలయం వద్ద గల వైఎస్సార్ విగ్రహానికి జెడ్పీ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ, ఎంపీపీ భూక్యా శాంతిబాయి, సర్పంచ్ భూక్యా సునీతాబాయి, మండల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కొణిదెన రోడ్డులోని వెంకయ్య ఆశ్రమంలో జిల్లా వక్ఫ్‌బోర్డు కార్యదర్శి గడ్డం మస్తాన్ వలి ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి అన్నదానం నిర్వహించారు. వలపర్ల రైతుభరోసా కేంద్రంలో, కోలలపూడి, ద్రోణాదుల, రాజుపాలెం, వలపర్ల ఎస్సీ కాలనీలో వైఎస్సార్ విగ్రహం వద్ద మండల మహిళా అధ్యక్షురాలు బడుగు అనురాధ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

☛ వైఎస్సార్ భౌతికంగా మనకు దూరమైనా ప్రజల మనిషిగా చిరునవ్వులు చిందించే ఆయన రూపం అలాగే నిలిచి ఉంటాయని యద్దనపూడి జెడ్పీటీసీ చుండి లక్ష్మినారాయణమ్మ అన్నారు. మండలంలోని పూనూరులో సర్పంచ్ మేకా సుధాకర్, పఠాన్ అయూబ్‌ఖాన్, దుగ్గినేని కోటేశ్వరావు ఆధ్వర్యంలో, గన్నవరంలో జెడ్పీటీసీ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గొట్టిపాటి సతీష్‌కుమార్, మండల జేసీఎస్ కన్వీనర్ ధూళిపాళ్ల వేణు, సర్పంచ్ పల్లెపోగు అన్నమ్మ ఉప సర్పంచ్ చెరుకూరి వేణు పాల్గొన్నారు. చిమటవారిపాలెంలో మాజీ జిల్లా కమిటీ సభ్యుడు ముప్వల రాంబాబు, జాగర్లమూడిలో పార్లమెంటరీ జిల్లా కార్యదర్శి తమ్మా అమ్మిరెడ్డి, యద్దనపూడిలో సర్పంచ్ వల్లేరు రేణుక ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు.

☛ స్వర్ణలో ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, తిమిడెదపాడులో ఆపార్టీ మండల కన్వీనర్ దండా చౌదరిబాబు ఆధ్వర్యంలో, దగ్గుబాడులో కోఆప్షన్ మెంబర్ ముల్లా నూర్‌అహ్మద్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. కారంచేడు కాలువ సెంటర్‌లో యార్లగడ్డ పాపారావు, వెంపరాల సుబ్బారాయుడు, దుడ్డు మోషే, దగ్గుబాటి అంజయ్య, ఉమాసుధాకర్, గర్నెపూడి ప్రసాద్, రాఘవులు, చెరువుకట్ట మీద వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు, మాజీ వైస్ ఎంపీపీ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, జాగర్లమూడి శివరామప్రసాద్, తేళ్ల చింపిరమ్మ, జే ఆంజనేయులు, నూతలపాటి జోసేఫ్, షేక్ మీరావలీ, ఆదిపూడిలో గ్రామ సర్పంచ్ నాదెండ్ల నాగరాజు, అప్పిరెడ్డి, చలమారెడ్డి, రమేష్, యర్రంవారిపాలెంలో సొసైటీ అధ్యక్షుడు యర్రం లక్ష్మారెడ్డి, నాయుడువారిపాలెంలో సర్పంచ్ గుమ్మడి సీతామహాలక్ష్మి, రాంమ్మోహన్, రంగప్పనాయుడువారిపాలెంలో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు కొర్రపాటి అనీల్ గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు, మహిళలు హాజరయ్యారు.

**చీరాల రూరల్:** వైఎస్సార్ జయంతి సందర్భంగా ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి, అమ్మ మల్టీ స్పెషాలిటీ కంటి ఆస్పత్రి అధినేత డాక్టర్ వరికూటి అమృతపాణి ఆధ్వర్యంలో ఆస్పత్రి వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కంటి వ్యాధితో బాధపడుతున్న 150 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కళ్లజోళ్లు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దామర్ల శ్రీకృష్ణ, కొత్తపేట మాజీ సర్పంచ్ వాసు, మున్సిపల్ కౌన్సిలర్ సుబ్బయ్య, కోఆప్షన్ సభ్యులు షేక్ కబీర్, నాయకులు దేవరపల్లి కుమార్ బాబు, సంగుల చిరంజీవి, జీ చిట్టిబాబు, చిన్నబాబు, గోసాల అశోక్, దేవరపల్లి నరేష్, బాబురావు, ఆస్పత్రి డైరెక్టర్ వరికూటి భరత్ పాల్గొన్నారు.


వైఎస్సార్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న డాక్టర్ అమృతపాణి, నాయకులు

## ఆరోగ్యశ్రీతో లక్షలాది మందికి ప్రాణం..

- నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్

**చీరాల/వేటపాలెం/చీరాల రూరల్/చీరాల టౌన్/చీరాల అర్బన్:** తెలుగు ప్రజల గుండెల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి స్థానం ఇంకా పదిలంగా ఉందని చీరాల వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని శనివారం స్థానిక గడియార స్తంభం సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అనేక మంది పరిపాలించారని, అయితే వైఎస్సార్ ఒక్కరే తెలుగు ప్రజల ఆరాధ్య దైవంగా నిలిచారన్నారు. ప్రధానంగా ఆరోగ్యశ్రీ ద్వారా లక్షలాది మంది ప్రాణాలు కాపాడిన మహానుభావుడని అన్నారు. ఆయన మొదటగా ఎమ్మెల్యే అయిన అదే ఎన్నికల్లో, తన తండ్రి కరణం బలరామకృష్ణమూర్తి కూడా ఎమ్మెల్యేగా గెలిచి వైఎస్సార్‌తో బలరాంకు ఉన్న సన్నిహిత సంబంధాన్ని వివరించారు. తండ్రికి తగ్గ తనయుడిగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మరో అడుగు ముందుకేసి విద్యా రంగంలో సమూలమైన మార్పులు చేశారన్నారు. 2024 ఎన్నికలలో ఆయనను మరలా ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. అనంతరం చీరాల ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, ఆర్బీకే చైర్మన్ కావూరి రమణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బోయిన కేశవులు, మున్సిపల్ కౌన్సిలర్లు మల్లెల లలిత, కీర్తి వెంకట్రావు, పొత్తూరి సుబ్బయ్య, మించాల సాంబశివరావు, బత్తుల అనిల్, గుంటూరు ప్రభాకర్, నాయకులు అంకాలరెడ్డి, పులి వెంకటేశ్వర్లు, బత్తుల అనిల్, షేక్ మస్తాన్, బి.నరేష్, దామర్ల శ్రీకృష్ణ, వాసిమళ్ల వాసు, శ్రీను, గోలి గంగాధర్, గోలి గిరి, యాతం మేరిబాబు తదితరులు పాల్గొన్నారు.


నక్కబొక్కలపాడులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ పేరయ్య


మేదరమెట్లలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు


గన్నవరంలో నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ లక్ష్మీనారాయణమ్మ


ఆదిపూడిలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు


ఇంకొల్లులో వైఎస్సార్ జయంతి వేడుకలు..


చినగంజాంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు


మార్టూరులో కేక్ కట్ చేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్


పంగులూరులో వైఎస్సార్ జయంతి వేడుకలు..

## రైతు శ్రేయస్సు కోసమే ల్యాబ్‌లు

- అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ప్రారంభించిన శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య


అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

**అద్దంకి:** రైతు శ్రేయస్సు కోసమే అగ్రి ల్యాబ్‌లను సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఏర్పాటు చేశారని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య పేర్కొన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ టెస్టింగ్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. సభకు ఏవో వెంకటకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లు నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేశారన్నారు. అద్దంకిలో రూ. 1 కోటి వ్యయంతో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ల్యాబ్‌లో ఎరువులు, విత్తనాల నాణ్యత, పశువులు, మత్స్యసంపదకు సంబంధించిన వ్యాధుల గురించి పరీక్షలు చేస్తారన్నారు. గతంలో వీటి కోసం జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేదన్నారు. ఇప్పుడు నియోజకవర్గ కేంద్రంలోనే అందుబాటులోకి వచ్చిందన్నారు. రైతులు ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మండలంలో వైఎస్సార్ పంటల బీమా కింద రూ.3011 మంది రైతులకు రూ.1.65 కోట్లు విడుదల చేశారని చెప్పారు. పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బీవీకే రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ జ్యోతి హనుమంతరావు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ పులికం కోటిరెడ్డి, బాపట్ల జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు చింతల పేరయ్య ప్రసంగించారు. కార్యక్రమంలో అద్దంకి ఎంపీపీ అవిశన జ్యోతి, కొరిశపాడు మండల ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి, వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక శాఖ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## 19వ తేదీ నుంచి వైఎస్సార్ దీక్ష

**చినగంజాం:** వైఎస్సార్ దీక్ష కార్యక్రమాన్ని ఈనెల 19వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు వైఎస్సార్ మాల వ్యవస్థాపకుడు ఎం శ్రీనివాసరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్ ప్రమాదంలో కన్పించకుండా ఉన్న సమయంలో ఎంతో మంది ఆయన తిరిగి రావాలని దేవుళ్లకు మొక్కారని, అటువంటి వ్యక్తి కోల్పోయిన సమయంలో ఏర్పాటు చేసిన మాల దీక్షను కొనసాగించే కార్యక్రమంలో భాగంగా ఒక రోజు దీక్ష కార్యక్రమాన్ని ప్రతి ఏడాది రాజశేఖర రెడ్డి జయంతిన, సెప్టెంబర్ 2వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు.



## మహిళాభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం


డ్వాక్రా మహిళలకు చెక్కు అందిస్తున్న వెంకటేష్

**చీరాల:** మహిళాభ్యున్నతే ధ్యేయంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తుందని ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. శనివారం చీరాల మున్సిపల్ కార్యాలయంలో వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని 27 గ్రూపులకు రూ.3.37 కోట్లు రుణాలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో కరణం వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా మహిళా సంక్షేమం కోసం సీఎం జగన్ అహర్నిశలు పనిచేస్తున్నాడని కొనియాడారు. మరలా జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మెప్మా సీఎంఎం నర్రా సుబ్రహ్మణ్యం, సీవోలు జ్యోతి, రావమ్మ, శేషారత్నం, సునీత, ఆర్పీలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమం కోసమే ల్యాబ్‌లు

- అగ్రి టెస్ట్ ల్యాబ్‌ను ప్రారంభించిన నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆమంచి

**పర్చూరు (చినగంజాం):** రైతు సంక్షేమం కోసమే ప్రభుత్వం అగ్రి టెస్ట్ ల్యాబ్‌లను ప్రారంభించిందని మాజీ ఎమ్మెల్యే, నియోజక వర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. పర్చూరు మార్కెట్ యార్డులో రూ 1.2 కోట్లతో నూతనంగా నిర్మాణం చేసిన వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌నుఆమంచి కృష్ణమోహన్ శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏడీఏ మోహనరావు, నాయకులు కఠారి అప్పారావు, నీరుకట్టు వాసుబాబు, దండా చౌదరి, తోకల కృష్ణమోహన్, పోలూరి శివారెడ్డి, ముప్పాళ్ల రాఘవ, గోరంట్ల శివకుమారి, తులసి నాగమణి, జువ్వా శివరాంప్రసాద్, తిరుమలేశ్వరరావు, మల్లా శ్రీనివాసరావు, అనిల్, గాదె సురేష్, కురాకుల ఇస్సాక్, తులసి రాజా తదితరులు పాల్గొన్నారు.

### వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు



**పర్చూరు (చినగంజాం):** మండలంలోని నూతలపాడు గ్రామంలో నూతలపాటి వారి వీరభద్రస్వామికి పళ్లెం పూజా కార్యక్రమాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, మహాన్యాస పారాయణం, వీరభద్రుడికి రుద్రాభిషేకం, రుద్ర హోమం, సాయంత్రం మహిళలకు క్రీడా కార్యక్రమాలు, పర్చూరు నృత్యశ్రీ నాట్యమండలి వారిచే భరత నాట్యం కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

### నగదు చోరీపై కేసు

**మార్టూరు:** ఏటీఎంలో నగదు డ్రా చేయటం కోసం వచ్చిన వ్యక్తి అపరిచిత వ్యక్తి చేతిలో మోసపోయిన ఘటనపై పోలీసులు స్టేషన్‌లో శనివారం కేసు నమోదయింది. ఎస్సై కమలాకర్ వివరాల మేరకు.. యద్దనపూడి మండలం పూనూరు గ్రామానికి చెందిన బట్టు శివయ్య గత నెల 12వ తేదీ నగదు డ్రా చేయటం కోసం మార్టూరు ఎస్‌బీఐ సెంటర్‌లోని ఏటీఎంకు వచ్చాడు. అక్కడే ఉన్న అపరిచిత వ్యక్తికి తన ఏటీఎం కార్డు ఇచ్చి నగదు డ్రాచేసి ఇవ్వాలని శివయ్య కోరాడు. ఆ యువకుడు ఏటీఎం పనిచేయటం లేదని శివయ్యకు వేరే ఏటీఎం కార్డు ఇచ్చాడు. శుక్రవారం తన ఏటీఎం కార్డు పనిచేయటం లేదంటూ శివయ్య బ్యాంకులో చూపించగా కార్డు మారిన విషయం చెప్పి అతని ఖాతా నుంచి రూ.20 వేలు మాయమైనట్లు అధికారులు తెలిపారు. శివయ్య శనివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

### నూతన కమిటీ నియామకం

**చీరాల రూరల్:** ఐఎల్‌ఏ రాష్ట్ర అధ్యక్షుడు, ఏపీ హైకోర్టు న్యాయవాది జి. శాంతకుమార్ ఆధ్వర్యంలో చీరాల బార్ అసోసియేషన్ ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ సలహాదారుడిగా చీరాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరవ రమేష్ బాబు, గౌరవాధ్యక్షుడిగా కర్నేటి రవి, అధ్యక్షుడిగా మంకెన అశోక్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వాసుబాబు, జనరల్ సెక్రటరీగా పేర్లి సాంబు, ఉపాధ్యక్షుడిగా బీ విజయ్‌కుమార్, జాయింట్ సెక్రటరీలుగా షేక్ సిరాజ్, కాసాని రాము, కోశాధికారిగా రామ కోటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

### పేద క్రీడాకారిణికి భరోసా

**అద్దంకి:** దక్షిణ కొరియాలో నిర్వహించిన ఏషియన్ పసిఫిక్ మాస్టర్ గేమ్స్–2023లో ఒంగోలుకు చెందిన కల్లు రాజేశ్వరి డిస్కస్ త్రోలో బంగారు పతకం, 5 కిలోమీటర్ల పరుగులో రజత పతకం సాధించింది. ఈ క్రమంలో ఆమె శనివారం రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్యను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసింది. ఈ సందర్భంగా ఆమెకు చైతన్య ఆర్థిక సాయం చేశారు. ముమ్ముముందు అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తానని చెప్పారు.

### ముస్లిం, మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**అద్దంకి:** ముస్లిం, మైనార్టీల సంక్షేమమే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ధ్యేయమని జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు షేక్ ఇమామ్ హుస్సేన్ అన్నారు. శనివారం 'హర్ దిల్ మే వైఎస్సార్ హం సబ్ జగన్ కే సాత్' కార్యక్రమం నిర్వహించారు. పట్టణానికి చెందిన ఉర్దూ అకాడమీ డైరెక్టర్ షేక్ బాజీవలిని కలసి అద్దంకి మండలంలోని వెంపరాల, మణికేశ్వరం, బల్లికురవ మండలం, సంతమాగులూరు మండలంలోని గ్రామాల మసీదు కమిటీలతో సమావేశం నిర్వహించారు.

### మృతురాలి వివరాలు లభ్యం

**చీరాల అర్బన్:** లాడ్జిలో మృతి చెందిన మహిళ వివరాలు లభ్యమయ్యాయి. చీరాలలోని కొత్తపేట సమీపంలో 216 జాతీయ రహదారి వద్ద గల ఓ లాడ్జికి వచ్చి గుండెపోటుతో మహిళ మృతి చెందిన సంగతి పాఠకులకు తెలిసిందే. ఆ మహిళ వివరాలు లభ్యం కావడంతో శనివారం టూటౌన్ పోలీసులు వివరాలు వెల్లడించారు. మహిళది గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడికి చెందిన వై.స్వరూపారాణి (24)గా గుర్తించారు. స్వరూపారాణి, నరసింహారావులు దంపతులు. భార్యాభర్తలకు గత కొంతకాలంగా మనస్పర్థలు ఉన్నాయి. ఈ క్రమంలో ఆమె రెండు రోజుల క్రితం చీరాలకు వచ్చింది. మరుసటి రోజు గుండె నొప్పి రావడంతో చీరాల ఏరియా వైద్యశాలకు తీసుకెళ్లారన్నారు. ఆమె మృతిపై కేసు నమోదు చేశామని, పోస్టుమార్టం రిపోర్టు ఆధారంగా మృతికి సంబంధించిన వివరాలు లభిస్తాయన్నారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు.

### వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

**చీరాల:** పట్టణంలో ఓ నివాసంలో గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్న గృహంపై శనివారం ఒన్‌టౌన్ పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు విటులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.